జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

నిజామాబాద్

శుక్రవారం 27 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## న్యాయవాదులు ఇ ఫైలింగ్ నమోదు చేసుకోవాలి....





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ బార్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉన్న జిల్లా న్యాయవాదులు ఇ ఫైలింగ్ చేసుకోవాలని బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ కోరారు.భారత సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఇ కోర్టు వెబ్ సైట్ లో పేరు నమోదు చేసుకుని వెబ్ సైట్ లోనే సివిల్ దావాలు, క్రిమినల్ కేసులలో బెయిలు దరఖాస్తులు చేసుకోవడానికి వీలు అవుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తులు జిల్లా కోర్ట ఆవరణంలో ఉన్న ఇ కోర్టు సర్వీసెస్ ఆన్ లైన్ పోర్టల్ లో నే తెలంగాణ బర్ కౌన్సెల్ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ ఆధార్అడ్రస్ ప్రూఫ్ ఫోటో తోపాటు న్యాయవాదులు ప్రమాణం చేసి నమోదుకు అవకాశం ఉందని అన్నారు.ప్రతి న్యాయవాది ఇ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు రాష్ట్ర హై కోర్టు ఆదేశం మేరకు జనవరి 15 లోగా న్యాయవాదులు అందరు తప్పక ఈ ఫైల్లింగ్ చేసుకోవాలని సూచించారు. అట్లాగే బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆదేశం మేరకు న్యాయవాదులందరూ డిసెంబర్ 31 లోపు సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ రెన్యువల్ సంబంధిత సర్టిఫికెట్లతో అప్లికేషన్లు బార్ కౌన్సిల్లో దరఖాస్తు చేసుకోవాలని న్యాయవాదులు అందరు తప్పక తమ వృత్తి నిర్వహణ సర్టిఫికెట్లను పొందాలని కోరారు



## జోరుగా..

# అక్రమ మొరం తవ్వకాలు

- సూత్రధారులు,పాత్రదారులపై చర్యలేవి
- తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత
- మండల కేంద్రంలోని శివారు భూములలో ఈ వ్యవహారం
- మైనింగ్ పర్మిషన్లు లేకుండా ఓ రాజకీయ నాయకుడి మద్దతుతో యద్ధేచ్ఛగా తవ్వకాలు
- కనీసం కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు
- అక్రమ తవ్వకాలపై దృష్టి సారించాలని అధికారులను వేడుకుంటున్న ప్రజలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

అక్రమ వెంచర్లకు అక్రమంగామొరం తరలింపు మండలంలో యదేచ్ఛగా కొనసాగుతుంది. మండల కేంద్రంలోని శివారు భూములలో ఈ వ్యవహారం అనునిత్యం కొనసాగుతూనే ఉంది. మైనింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. సొంత పట్టగలిగిన భూముల నుండి కూడా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే వాటికి సంబంధించిన అధికారుల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ వాటిని బేఖాతరు చేస్తూ... అలవాటు పడిన కొంతమంది అక్రమ వ్యాపారస్తులు యదేచ్ఛగా మొరం నూతన వెంచర్లకు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.నందిపేట మండలం కుదువాన్ పూర్, గుట్ట ప్రాంతంలో గల ఓ ప్రైవేట్ వ్యక్తి కి సంబంధించిన సర్వే నెంబర్ లో ఇలాంటి మైనింగ్ పర్మిషన్లు లేకుండా ఓ రాజకీయ

మిగతా 2లో...



## అర్హులైన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన అర్బన్ ఎమ్మెల్యే



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: అర్హులైన లబ్దిదారులకు ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా చెక్కులను పంపిణీ చేశారు. గురువారం నగరంలోని సుభాష్ నగర్ లోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల నుండి వస్తున్నా దరఖాస్తులు పరిశీలించి ఎటువంటి జాప్యం లేకుండా సీఎం సహాయ నిధికి వెంటనే పంపడం జరుగుతున్నా రాష్ట్ర

# జోరుగా.... అక్రమ మొరం తవ్వకాలు...










**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**అక్రమ వెంచర్లకు అక్రమంగామొరం తరలింపు మండలంలో యదేచ్ఛగా కొనసాగుతుంది. మండల కేంద్రంలోని శివారు భూములలో ఈ వ్యవహారం అనునిత్యం కొనసాగుతూనే ఉంది. మైనింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. సొంత పట్టగలిగిన భూముల నుండి కూడా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే వాటికి సంబంధించిన అధికారుల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ వాటిని బేఖాతరు చేస్తూ... అలవాటు పడిన కొంతమంది అక్రమ వ్యాపారస్తులు యదేచ్ఛగా మొరం నూతన వెంచర్లకు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.నందిపేట మండలం కుదువాన్ పూర్, గుట్ట ప్రాంతంలో గల ఓ ప్రైవేట్ వ్యక్తి కి సంబంధించిన సర్వే నెంబర్ లో ఇలాంటి మైనింగ్ పర్మిషన్లు లేకుండా ఓ రాజకీయ నాయకుడు మద్దతుతో యదా స్వేచ్ఛగా మొరం త్రవ్వకాలు నిర్వహించడం గమనార్థం. రాత్రి సమయంలో, మధ్యాహ్న సమయంలో ఇష్ట రాజ్యాంగా మొరం అక్రమ రవాణా జరగడం గమనర్థం ఓ చిన్న న్యూసెన్స్ కేసునే పెద్ద క్రైమ్ గా చూసే అధికారులు,వారి వ్యవస్థ కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఎవరి అండదండలతో ఈ అక్రమ మైనింగ్ అక్రమ తవ్వకాలు జరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇకనైనా ఉన్నత అధికారులు ఈ అక్రమ తవ్వకాలపై దృష్టి సాధించే పనిలో ఉంటే సూత్రధారులు ఎవరూ? పాత్రధారులు ఎవరు? త్వరలో బహిర్గతం అవుతుంది

### .పైకి ఆరా.. లోన పహారాలో దందా..

మండలంలో జరుగుతున్న మట్టి దందా పై మైనింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్టుగా పైకి చెబుతున్నా, లోలోన మాత్రం వీరి అనుమతులతోనే యదేచ్ఛగా ఈ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. లేకపోతే అడ్డు అదుపు లేకుండా, విచ్చలవిడిగా టన్నుల కొద్ది మొరం టిప్పర్లను ఎలా తరలిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం టిప్పర్లను సీజ్ చేసిన అధికారులు లోతుగా దృష్టి సారించకపోవడం పట్ల కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి అక్రమ మొరం దందాపై సంబంధిత విభాగాల అధికారులు అందరూ దృష్టి సారించి కట్టడి చేయాలని, లేకపోతే చెరువులు గుట్టలు లూటీ అవుతాయని పలువురు అంటున్నారు. అంతేకాదు అక్రమ మొరం తరలింపును అడ్డుకొని ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# పేకాట రాయుళ్ళ అరెస్ట్

భీమ్గల్ డిసెంబర్ ప్రజాజ్యోతి: మండలంలోని సంతోష్ నగర్ తండాలో గత కొన్ని రోజుల నుంచి మూడు ముక్కల పేకాటను బెట్టింగ్ పెట్టి ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు భీమ్ గల్ ఎస్సై మహేష్ గురువారం తన సిబ్బంది తో కలిసి మఫ్టీలో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు భీంగల్ ఎస్ఐ మహేష్ తెలిపారు.వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద ఉన్న 18,350 రూపాయలను,నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ మహేష్ పేర్కొన్నారు.భీంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా పేకాట ఆడితే తమకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు

# అర్హులైన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన అర్బన్ ఎమ్మెల్యే





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా చెక్కులను పంపిణీ చేశారు. గురువారం నగరంలోని సుభాష్ నగర్ లోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాదితుల నుండి వస్తున్నా దరఖాస్తులు పరిశీలించి ఎటువంటి జాప్యం లేకుండా సీఎం సహాయ నిది వెంటనే పంపడం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చల జారీ విషయంలో కొంత జాప్యం కారణంగా బాధితులు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 15 శాతం నుండి 20 శాతం వరకే చెల్లిస్తున్న కారణంగా పేద మధ్యతరగతి బాధిత కుటుంబాలకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందల్వాయి కాంగ్రెస్ మండల అధ్యక్షులు నవీన్ జన్మదిన వేడుకలు క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి నవీన్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు.**





